# గృహస్థ జీవనం ఒక తపోవనం

మనిషి యొక్క ఆంతరిక జీవనాన్ని, బాహ్య జీవనాన్ని సంస్కరించడానికీ, ఎత్తుకు ఎదిగేటట్లు చేయడానికీ, వికసింపజేయడానికీ భారతీయ సమాజ నిర్మాతలు భౌతిక, ఆధ్యాత్మిక రంగాలలో ఎన్నెన్నో ఆదర్శ సంస్థలను స్థాపించారు. ధర్మం, దర్శనం, ఆర్థిక విజ్ఞానం, వర్ణ వ్యవస్థ, ఆశ్రమ వ్యవస్థ అటువంటివే. జీవితంలోని వివిధ కోణాలను ఏకంచేసి వారు మహత్తరమైన కుటుంబ వ్యవస్థను నిర్మించారు. అది ఆచరణాత్మకమనీ, సహజమనీ, సులభమనీ, సుఖదాయకమనీ రుజువయింది. ఏ ఇతర సంస్థా చేయజాలని మార్గదర్శనాన్ని కుటుంబ వ్యవస్థ చేసింది. చరిత్ర మారింది. ప్రపంచ పటం మారింది. సమాజ



వ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయి. అయినా, మన సమాజంలో కుటుంబ వ్యవస్థ ధృవ నక్షత్రంలా సజీవంగా నిలచి ఉంది. ఆధునిక యుగంలో వచ్చిన మార్పులు కుటుంబాన్ని కూడ ప్రభావితం చేశాయి. అయినా – మన కుటుంబ వ్యవస్థ వెనుక ఉన్న మహత్తర ప్రేరణ దానిని నిలిపి ఉంచుతోంది. ఈనాటి సంధి కాలం దాటిన తర్వాత కొత్త పరిస్థితులలో పునర్నిర్మాణం పొంది, కుటుంబ వ్యవస్థ మానవ వికాసంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది.

వాస్తవానికి – మానవ జీవితంలో ఉన్న ఆనంద రసం, ధర్మములోని సారమంతా హిందూ కుటుంబంలో లభిస్తుంది. మన సమాజ శిల్పులు కుటుంబ వ్యవస్థ పునాదిలో అమృతాన్ని నింపారు.



కనుకనే కాల పరీక్షకు తట్టుకుని అది మనుగడను నిలుపుకుంటున్నది. భారతీయ మనీషుల కృషి స్థూలమూ, నశించేదీ అయినదానిని విశ్వమంతటా వ్యాపించిన, శాశ్వతమైన, నిత్యమైన, సూక్ష్మమైన శక్తితో మేళవించడం హిందూ ధర్మంలోని మూల సూత్రం. కుటుంబమనే స్థూల వ్యవస్థలో సూక్ష్మమూ, సనాతనమూ అయిన జీవనజ్యోతి ఇమిడి ఉంది. నిత్య సత్యం ఇమిడి ఉంది. కుటుంబ వ్యవస్థ స్త్రీ పురుషులను కర్తవ్య ధర్మం అనే పరిధిలో బంధించి ఉంచుతుంది. తద్వారా అనుశాసనం, సేవ, త్యాగం, సహనం అనే గుణాలను వికసింప జేస్తుంది. ఈ గుణాలమీదనే సమాజం యొక్క స్థిరత్వం, శాంతి, వికాసం ఆధారపడి ఉంటాయి. కుటుంబంలో తల్లిదండ్రులు, సోదరీ సోదరులు, భార్యాభర్తలు, బంధువర్గం పరస్పర కర్తవ్య ధర్మంతో



బంధించబడి ఉంటారు. కర్తవ్య భావన నుండి సేవ, సద్భావం, త్యాగం అనే సద్గుణాలు జనిస్తాయి. హిందూ కుటుంబంలోని స్వార్థపరత్వం, పదవీ వ్యామోహాలపై త్యాగం, సేవల విజయం అందులో రసరమ్యంగా వర్ణించారు.

సామాజిక సాంస్కృతిక ఉద్ధరణలోకూడా కుటుంబానికి మహత్తర పాత్ర ఉన్నది. సంప్రదాయం ఆధారంగా కుటుంబ వ్యవస్థ సమాజంలో నియమబద్ధమైన వికాసాన్నీ, సమతూకంతో కూడిన ప్రగతినీ సాధిస్తూ వచ్చింది. సమాజ కళ్యాణానికి అవసరమైన వాటిని అన్నింటినీ కుటుంబ వ్యవస్థ అందించింది. పండగ పబ్బాలు, కళలనూ, సౌజన్యం, ఉత్సాహం, ఉల్లాసాలనూ కుటుంబ వ్యవస్థ సజీవంగా నిలిపి ఉంచింది.

సమాజాన్నీ, సంస్కృతినీ వికసింప జేయడంలో కుటుంబ సంప్రదాయం ప్రముఖపాత్ర వహించింది. కుటుంబ సభ్యులు తమ సంప్రదాయ గౌరవం కోసం ఎనలేని త్యాగాలు చేస్తారు. ఇలాంటి ఆదర్శవంతమైన కుటుంబాలు హెచ్చుగా ఉన్న సమాజం ఘన విజయాలు సాధిస్తుంది. తపస్సు, దయ, బ్రహ్మజ్ఞానం, యజ్ఞం, దానం, విశుద్ధమైన వివాహం, సరిఅయిన ఆలోచనలు కుటుంబాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాయని విదురుడు యుధిష్ఠిరునితో చెపుతాడు. ధర్మాన్ని ఆచరించడం వల్లనే కుటుంబం ప్రగతి పొందుతుంది. కుటుంబంలోని ప్రతి సభ్యుడూ కుటుంబ గౌరవం కోసం, దాని సమృద్ధికోసం, దాని వికాసం కోసం ఎంతటి మహాకార్యం చేయడానికయినా ఉత్సాహం చూపుతాడు. కుటుంబం అనే భవనంలో వ్యక్తి ధర్మ



ఆదర్శముల మెట్లు ఎక్కుతూ ఔన్నత్య శిఖరాలను అందుకుంటాడు. అలాంటి వ్యక్తుల ద్వారా సమాజం ఉన్నతిని పొందుతుంది.

కుటుంబ వ్యవస్థ ఒక తపోవనం. అందులో వ్యక్తి తనకుతానుగా తపస్సునూ, త్యాగాన్నీ, ధర్మాచరణనూఅవలంబిస్తాడు. కుటుంబంలో మనిషి యొక్క ఆధ్యాత్మిక వికాసం సులభంగా జరుగుతుంది. ఒకరిపట్ల మరొకరు తమ కర్తవ్యాలను నిర్వహించడం అనే ధర్మం మనిషి జీవితాన్ని సార్థకం చేస్తుంది.

ఈ విధంగా – హిందూ కుటుంబం వ్యక్తిగత జీవితాన్ని సుఖమయం చేసే ఒక మహత్తర వ్యవస్థ. మన దేశం ఎన్నెన్నో కైవల్య దురాక్రమణలను ఎదుర్కొన్నప్పటికీ మన సాంస్కృతిక వారసత్వం



సురక్షితంగా ఉన్నదంటే అందుకు ఒక ముఖ్య కారణం మన కుటుంబ వ్యవస్థ. హిందూ కుటుంబం భారతీయ సమాజానికి శక్తి కేంద్రం.

### గృహస్థ ఆశ్రమం ఒక కర్తవ్య ధర్మం

మానవ జీవనానికి లక్ష్యం శాశ్వతమైన శాంతిని పొందడం. పరమేశ్వరునిలో అంతర్భాగం కావడం ద్వారానే ఆ పరమశాంతి లభిస్తుంది. క్రమ వికాసం ద్వారా సాధించే లక్ష్యం ఇది.

ఈ పరమ లక్ష్యాన్ని చేరుకోవాలంటే మనిషి కామ, క్రోధ, లోభ, మోహాదులనుండి విముక్తి పొందాలి. వాటి స్థానంలో త్యాగం, సంవేదన, సహ అనుభూతి, స్పందన, ప్రేమ, ఆత్మీయతలను తనలో స్థాపించుకోవాలి.

పరమేశ్వరుని లీల చిత్రమైనది. ఆయన



మనిషికి శాశ్వత శాంతిని లక్ష్యంగా నిర్ణయించాడు. మరో ప్రక్క సృష్టికర్త క్రమం కొనసాగాలని వాంఛించాడు. మనిషిని సృష్టిక్రమంలో పాల్గొనేటట్లు చేయడానికై స్త్రీ పురుషులలో అనేక ఉద్వేగాలను సృష్టించాడు.

సృష్టి చక్రంతో సంబంధం, శాశ్వత శాంతి పరస్పర విరుద్ధములని అనిపిస్తుంది. మన మహర్షులు ఈ సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొన్నారు. సృష్టిక్రమం సాగుతూ ఉండడానికీ, మనిషి తన లక్ష్యంవైపు పురోగమించడానికీ అనువైన ఒక జీవన విధానాన్ని నిర్మాణం చేశారు. ఈ వైరుధ్యాలను ఒక దానికి మరొకటి సహాయ కారులుగా మలచారు.

ఆ విధానమే ఆశ్రమ వ్యవస్థ. జీవిత కాలాన్ని

నాలుగు భాగాలు చేశారు. బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం, సన్యాసం. వీనిలోని గృహస్థ ఆశ్రమంలో మనిషి సృష్టి కొనసాగడం అనే దైవ సంకల్పాన్ని నెరవేర్చుతాడు. పెళ్ళి చేసుకుంటాడు. పిల్లలను కంటాడు. సంసారంలో జీవితం గడుపుతాడు. అనుభవం పొందుతాడు. తద్వారా తన అంతిమ లక్ష్యానికి ఆటంకంగా ఉన్న ఉద్వేగాలనూ, వికారాలనూ శాంత పరచుకుంటాడు. సంసారంలో సాధనాలను సమీకరిస్తాడు. తన తర్వాత వచ్చేవారు తమ కర్తవ్యాలను నిర్వహించడానికి మార్గాన్ని సుగమం చేస్తాడు. జీవన లక్ష్యం నుండి మనిషి దారి తప్పడానికి అవకాశం ఉన్న వయస్సు ఇదే. కనుక ఈ ఆశ్రమంలో సాఫల్యాన్ని సాధిస్తే, మనిషి తన లక్ష్యాన్ని చేరడానికి అవకాశం లభిస్తుంది.



గృహస్థ ఆశ్రమం సఫలం కావడానికై నియమ నిబంధలను విధించారు. వాటినే ధర్మం అని కూడా పిలుస్తారు. గృహస్థ ఆశ్రమం భోగ సంభోగాలకు ఉద్దేశించబడింది కాదనీ, సృష్టి కొనసాగింపు, శాశ్వత శాంతి అనే లక్ష్యాలు రెంటినీ సాధించే యోగమనీ ధర్మం బోధిస్తోంది. మరి – భోగ విలాసాలకు సౌకర్యాలు, అవకాశాలూ ఉన్న గృహస్థ ఆశ్రమాన్ని యోగంగా మార్చడం ఎలా? బ్రహ్మ చర్య ఆశ్రమంలో ఇందుకు తగు శిక్షణ లభిస్తుంది.

శరీరమూ, మనస్సూ బలహీనంగా ఉంటేనే వికారాలూ, వికృతులూ మనిషిని అణచివేస్తాయి. బలవంతుణ్ణి అవి ఏమీ చేయలేవు. 25 సంవత్సరాలపాటు పూర్తి బ్రహ్మచర్యాన్ని పాటించడం వల్ల శరీరం బలీయం అవుతుంది.



మనస్సుకూ, బుద్ధికీ పదును వర్తిస్తుంది. ఈ ఆశ్రమంలో విద్యాభ్యాసం, శిల్పం, కళా కౌశలం, ధర్మసంపాదన అలవడతాయి. వికారాలకూ, వికృతులకూ కారణాలూ, వాటి ఫలితాలూ తెలుస్తాయి. పూర్తి సమయమనం లభిస్తుంది. ఈ విధంగా – గృహస్థ ఆశ్రమంలో ప్రవేశించి, దానిని సఫలంచేసే అర్హత చేకూరుతుంది.

ఇలా శిక్షణ పూర్తయి, పూర్తిగా తయారయిన తర్వాత వ్యక్తి గృహస్థ ఆశ్రమంలో ప్రవేశిస్తాడు. పెళ్ళి చేసుకుని జీవిత భాగస్వామిగా, లక్ష్యాన్ని చేరడానికి సహకారిగా ఒక మహిళను స్వీకరిస్తాడు. మహిళ లేకపోతే సృష్టి కొనసాగింపు అనే దైవ సంకల్పం నెరవేరదు. సహధర్మచారిణివల్ల మనిషిలోని వికారాలూ, ఉద్వేగాలూ చల్లబడతాయి.



నిర్వికారంగా ముందడుగు వేయడానికి తగు అర్హతను అతడు పొందుతాడు. ప్రపంచంలో సంఘర్షణ ఉంటుంది. వ్యతిరేక పరిస్థితులు ఉంటాయి. మనకు నచ్చని విషయాలు ఉంటాయి. నిరాశ, నిరుత్సాహం కలిగించే పరిస్థితులు ఉంటాయి. మోసాలు, చేదు అనుభవాలు, ఆటంకాలు ఉంటాయి. అలసట చెందే అనుభవాలు, ఆటంకాలు ఉంటాయి. అలసట చెందే సందర్భాలు ఉంటాయి. ఇవన్నీ మనిషిని దారితప్పేటట్లు చేయగలిగే వైరుధ్యాలు. కాని, మహిళ అనే ఆకర్షణ కేంద్రాన్ని సంపాదించడం ద్వారా మనిషి ఓడిపోయినా, రంగం నుండి పారిపోడు. తన జీవిత భాగస్వామి నుండి స్ఫూర్తినీ, ఉత్సాహాన్నీ పొందడంవల్ల అతడు కర్తవ్యాలకు కట్టుబడి ఉంటాడు.

పురుషుడు స్వభావరీత్యా శక్తిశాలిగా, కఠోరంగా, ఉద్దండుడుగా, విశృంఖలుడుగా, ప్రచండుడుగా, సహనం లేనివాడుగా ఉంటాడు. తగాదా పడడం, ధ్వంసం చేయడం కూడ అతడి లక్షణాలు. మహిళ తన సౌందర్యంతో, సౌశీల్యంతో, మర్యాదమన్ననలతో, శాంతితో, సహనగుణంతో పురుషునిలోని ఈ ఉద్వేగాలను శాంతింపజేస్తుంది. అతడిలోని వికారాలు అనే విషాన్ని త్రాగి జీర్ణించుకుంటుంది. నదికి రెండు వైపులా ఉండే తీరంవలె - పురుషునిలోని విచ్చలవిడితనాన్నీ, విశృంఖలత్వాన్నీ అదుపుచేసి, ఆ నది ప్రవాహాన్ని నిర్మాణం వైపు, శాంతివైపు మళ్లిస్తుంది.

వివాహం పురుషునికి అత్యంత ఆవశ్యకం. వివాహం జరగకపోతే మనిషిలోని మౌలికమైన



వికారాలు తొలగవు. తన లక్ష్యాన్ని చేరడానికి అవసరమయ్యే గుణాలను అతడు అలవరచుకోలేడు. బ్రహ్మచర్యంనుండి గృహస్థ ఆశ్రమాన్ని స్వీకరించకుండా వానప్రస్థ సన్యాసాలలోనికి ప్రవేశిస్తే ఎన్నెన్ని వికారాలు, ఎన్నెన్ని నీచకార్యాలు ఎంత వెలితి అతడిని వెన్నాడతాయో చెప్పలేము. గృహస్థ జీవనంలో ఉప్పొంగి చల్లబడే ఉద్వేగాలు లోలోపల కొనసాగి ఆటంకాలు కలిగిస్తాయి.

దాంపత్య జీవితంలో ప్రవేశించని వ్యక్తిని రకరకాల మానసిక రోగాలు పట్టిపీడిస్తాయి. ఆ వ్యక్తి ఆయుష్షు తగ్గుతుంది. మానసిక భావనలు వికసించవు. గొప్ప గొప్ప పనులకు మనస్సు ఇష్టపడదు. మనస్సు అందమైన స్త్రీల మానసిక చిత్రాలను చిత్రిస్తూ ఉంటుంది. అవి కలలను



కలుషితం చేస్తాయి. పెళ్ళికాని పురుషుని ఉత్పాదక శక్తి తగ్గుతుంది. పెళ్ళయిన పురుషులలో ఉండే స్ఫూర్తి, అభిరుచి, ఉత్సాహం, ప్రేరణ పెళ్ళికాని వారిలో ఉండవు.

ఇది సహజమే. సృష్టి కొనసాగడానికై దైవం మనిషి జీవితంలో ప్రవేశపెట్టిన వికారాలు, భావనలు, ఉద్వేగాలు, అవసరాలను చల్లబరచడం, పూర్తిచేయడం, తీర్చడం దాంపత్య జీవితంలోనే సాధ్యపడుతుంది. పెళ్ళి చేసుకోకపోవడం ప్రకృతి యొక్క ఈ అవసరాలను వ్యతిరేకించడమే అవుతుంది. ఫలితంగా జీవితం బండబారిపోతుంది. మొద్దుబారిపోతుంది.

గృహస్థ జీవితంలో ప్రవేశించి- పురుషుడు-స్త్రీ, భర్త-భార్య ఒండొరుల సుఖంకోసం



త్యాగం చేయాలనే పాఠాన్ని నేర్చుకుంటారు. వారిలో సహ అనుభూతి, సంవేదన, హృదయ స్పందన, పరస్పర ఆత్మీయత జనిస్తాయి. వారిలోని స్వార్థం, సంకుచితత్వం తగ్గుతాయి. ఫలితంగా వారికి సుఖం లభిస్తుంది.

పిల్లలు కలిగినపుడు వారి ప్రేమ, త్యాగాల పరిధి మరింతగా పెరుగుతుంది. వారి పోషణ కోసం, చదువుసంధ్యలకోసం దంపతులు తమ సుఖాన్ని పణంగా పెడతారు. ఇలా ప్రేమ, త్యాగం, బలిదానం, సంవేదన, సహ అనుభూతి, ఆత్మీయత దంపతులలో స్థిరపడతాయి. వారు ఈ సుగుణాలతో మానవ కళ్యాణాన్ని సాధించగలుగుతారు. ఇందువల్ల సృష్టి కొనసాగడం అనే దైవ సంకల్పం నెరవేరుతుంది. వారి అంతః

కరణలలో సంతోషం, సంతృప్తి, నిండుతనం చోటు చేసుకుంటాయి. జీవిత లక్ష్యాన్ని సాధించడానికి ఇవి సాయపడతాయి.

ఇలా బ్రహ్మచర్యంలో సంపాదించిన శక్తి సామర్థ్యాలను గృహస్థ ఆశ్రమంలో సద్వినియోగపరచి, మనిషి వానప్రస్థ ఆశ్రమంలో ప్రవేశిస్తాడు. ఆత్మ సాధనలో నిమగ్నం అవుతాడు. ఈ ఆత్మసాధన సందర్భంగా అతడు ప్రపంచానికీ, సమాజానికీ సేవచేసి, వాటి ఋణం తీర్చుకుంటాడు. అందువల్ల ప్రాపంచిక కర్తవ్యాల నుండి విముక్తి పొందుతాడు. అపుడు అతడు సన్యాస ఆశ్రమంలో ప్రవేశించి ఆత్మచింతనలో, సత్యాన్వేషణలో నిమగ్నం అవుతాడు. శాశ్వత శాంతి అనే పరమ లక్ష్యాన్ని చేరుకుంటాడు.



బ్రహ్మచర్య ఆశ్రమం పూర్తికానిదే గృహస్థ ఆశ్రమం సఫలం కాదు. గృహస్థ ఆశ్రమం విఫలం అయితే తర్వాతి ఆశ్రమాలు రెండూ విఫలం అవుతాయి. వ్యక్తి నిర్మాణం గృహస్థ ఆశ్రమంలోనే సాధ్యమవుతుంది. మనిషి ఆత్మవికాసాన్ని పొంది, తనలోని సత్వగుణాన్ని పెంచుకుని, సుఖ సమృద్ధులనూ సంతృప్తినీ సంపాదించడానికి గృహస్థ ఆశ్రమాన్ని సాధనంగా చేసుకున్నప్పుడే ఆ ఆశ్రమంలో సాఫల్యం లభిస్తుంది. ఎందుకంటే – ఆ ఆశ్రమంలోనే సేవ, కర్మ, సాధనలు, త్యాగ బలిదానాలు అనే మెట్లు ఎక్కే ఒడుపును సంపాదించగలుగుతాం. గృహస్థ ఆశ్రమం భౌతిక సుఖభోగాలు అనుభవించే అవకాశం కాదు. రెండు ఆత్మల సహవాసం ద్వారా అచ్చమైన న్యాయం, సుఖం, ప్రేమ, పుణ్యములను పొందే సాధనం అది.



అది ఒక తపోభూమి. ఒక సాధనా కుటీరం. లౌకికమైన భోగములు సారంలేనివనీ, క్షణికములనీ బోధించే పాఠశాల. ఆశ్రమంలో వెలితి పోయి నిండుతనం లభిస్తుంది. ఇతరులకు సేవచేయడం, ఇతరుల హితాన్ని గురించి ఆలోచించడం అనెడి శుభప్రదమైన భావన వికసిస్తుంది. దానిని సుఖభోగాలకు క్రీడా స్థలంగా పరిగణించి, స్వార్థం, లోభం, మోహం వంటి విషయ వాంఛలను పెంచుకోవడానికి సాధనంగా చేసుకుంటే – అది పూర్తిగా విఫలం అవుతుంది. దారుణమైన మానసిక వేదనకు కారణం అవుతుంది. శాశ్వత శాంతి అనే లక్ష్యం అందకపోగా – మనిషి ఈ లోకంలో, పరలోకంలో నరక యాతనలతో కూడిన పరిస్థితులను ఎదుర్కొనవలసివస్తుంది.



బ్రహ్మచర్య ఆశ్రమంలో జీవన సమరానికి సర్వసన్నద్ధం అయి, గృహస్థ ఆశ్రమంలో యోగ భావనతో సృష్టి కొనసాగింపు అనే దైవ సంకల్పాన్ని నెరవేర్చి, సంసారం నిస్సారమైనదనీ, క్షణికమైనదనీ అనుభవంద్వారా తెలుసుకుని, సేవ, ప్రేమ, సహ అనుభూతి అనెడి సంపదలతో తర్వాతి రెండు ఆశ్రమాలలో సాధన చేయడం ద్వారా శాశ్వత శాంతి అనే లక్ష్యాన్ని చేరుకొంటాడు. ఇందుకు మరో దారి లేదు.

## గృహస్థ ధర్మం ఒక యోగ సాధన

గృహస్థ ధర్మం ఒక యోగ సాధన. అందులో అడుగడుగునా మనిషిమీద బాధ్యతల కర్తవ్యాల బరువు ఉంటుంది. తర్వాత వచ్చే కష్టసాధ్యమైన జీవితానికి మనలను అది సిద్ధం చేస్తుంది. గృహస్థ

ఆ(శమం మిగతా మూడు ఆ(శమాలనూ బలపరుస్తుంది. మిగతా మూడు ఆ(శమాలూ గృహస్థ ఆ(శమాన్ని (క్రమబద్ధం చేస్తాయి. సుఖశాంతులతో నింపుతాయి. వాన(ప్రస్థులూ, సన్యాసులూ లోక కళ్యాణం కోసం సాధన చేస్తారు. ఇం(ద్రలోకం వంటి (ప్రపంచంలో సుఖాన్ని అందించేది గృహస్థ ధర్మమే. గృహస్థ ఆ(శమం చెడిపోతే, మిగతా ఆ(శమాలు మూడూ స(క్రమంగా పనిచేయలేవు.

గృహస్థ ఆ(శమంలో 'నేను-నాది' అనే భావన విస్తృతం అవుతుంది. తనది అనే పరిధి పెరిగి కుటుంబంలోని ఇతర సభ్యులు దానిలో చేరతారు. చిన్న చిన్న పిల్లలకు సేవ చేయడంలో స్వార్థం లేకుండా నిమగ్నం కావలసి ఉంటుంది.



భార్య, సంతానం, బంధువర్గం, ఇరుగు పొరుగులు, ఇంటిలోని పశువులు పక్షులపట్ల ఆత్మీయత పెరుగుతుంది. చివరకు మనిషి పరిపూర్ణుడు అవుతాడు. అతడికి సంయమనం అలవాటు అవుతుంది. అతడు ఇతరుల సేవలో తనను తాను మరచిపోతాడు. గృహస్థ యోగ సాధన శిఖరా(గాన్ని చేరుకున్నప్పుడు - ఆత్మ పరమాత్మలో లీనం అవుతుంది.

గృహస్థ జీవనం మనలను అల్పత్వంనుండి సంకుచితత్వం నుండి ఉత్కృష్టతవైపు, ఔదార్యం వైపు పయనింపజేస్తుంది. స్వార్థాన్ని తగ్గించి, పరమార్థం కోసం పనిచేసేవారుగా మనలను మలచుతుంది. ఆ విధంగా గృహస్థ ధర్మలోని బాధ్యతలన్నింటినీ పూర్తిచేస్తే - మనిషి పరమార్థ



పరాయణుడై కైవల్య పదాన్ని చేరుకుంటాడు.

ఆత్మీయతను పెంచుకోవడాన్ని అభ్యాసం చేయడానికి గృహాన్ని మించిన స్థలం లేదు. ఆత్మీయతను సాధన చేయడంద్వారా - ఇచ్చే లక్షణం. సేవచేసే లక్షణం మనలో చోటు చేసుకుంటాయి. (ప్రేమనూ, ఔదార్యాన్ని మన అంతఃకరణలలో నింపుకుని మనం మన పిల్లలకోసం, బంధువులకోసం త్యాగం చేయవలసి ఉంటుంది. ఈ ఆత్మీయత నలువైపులా (ప్రసరించడంవల్ల గృహం స్వర్గం అవుతుంది.

గృహస్థం అనే సోపానాన్ని దాటిన తర్వాత జీవన యా(త్రలో ఒక కొత్త అధ్యాయం (ప్రారంభం అవుతుంది. విషయ సుఖాలను మించినది మరొకటి ఉన్నదనే అనుభూతి మనిషికి



కలుగుతుంది. కామ (క్రోధ, మోహాలతో నిండిన జీవితం మనిషికి తృప్తిని ఇవ్వదు. అతడు (క్రమ(క్రమంగా ఆత్మయొక్క సుఖమయ (ప్రదేశంలో (ప్రవేశిస్తాడు. ఆ దివ్య (ప్రపంచంలో ఇం(ద్రియాల చపలత్వం, ఆకర్షణ, (ప్రలోభం ఉండవు. గృహస్థ జీవనంలో ఉంటూనే ఆ ఉన్నత స్థితిని పొందవచ్చు. కనుకనే గృహస్థ ధర్మం ఒక యోగం.

భారతీయ కుటుంబ జీవనం శుభ సందర్భాలతో నిండిఉంటుంది. దానిలోని (ప్రతి (వ్రతమూ, నియమమూ, అనుష్ఠానం, దానిలోని పూజా పురస్కారాలూ, చింతనలూ - అన్నీ ఎంతో (ప్రత్యేకతనూ, (ప్రాధాన్యాన్నీ కలిగి ఉంటాయి. పాతి(వత్యం ఏకపత్నీ(వ్రతముల పవి(త్రతతో దాంపత్యం వెలుగొందుతుంది. మనిషిలోని

వాత్సల్యపు మెత్తదనం దాంపత్యానికి ఒక ఆభరణం బాధ్యతలు అనే మనోహరమైన భారం దానికి నిండుతనాన్ని ఇస్తుంది. ప్రేమ ప్రవాహం దానికి పరిపూర్ణం చేస్తుంది. ఇలా దాంపత్య జీవనం త్యాగంలో ప్రకాశించే తీర్థం. పుణ్యానికీ, కర్మకూ కేంద్ర బిందువు. ఈ జీవనం ద్వారా స్త్రీలలోని స్త్రీత్వం, పురుషులలోని పురుషత్వం వికాసం పొందుతాయి. స్త్రీ పురుషుల వివాహ సమయంలో భారతీయ సమాజం ఆ ఇద్దరినీ ప్రణయ సూత్రంతో బంధించడంతో పాటు - ఈ లోకంలోనూ పరలోకంలోనూ పరస్పర సహాయ సహ అనుభూతులతో కూడిన స్నేహమయ వాతావరణం అనే ప్రతిజ్ఞా సూత్రంతో బంధిస్తుంది.

ప్రవృత్తిని నివృత్తి పథంలోనికి నడిపించడం



అనే శుభప్రదమైన సాధన మన హిందూ ధర్మంలోని ఒక మూలసూత్రం. మన ధర్మం వాసన యొక్క ప్రవృత్తిని గుర్తించింది. అయితే దానితోపాటు ఈ ప్రవృత్తిని సంస్కరించి, ఉన్నతోన్నతం చేసి, చివరికి నివృత్తిలో పరిణమింపజేయడమే జీవనానికి అంతిమ ఫలితమని మన ధర్మం చెపుతోంది. కుటుంబ జీవనం మన జీవితంలోని ఒక దశ. భావి జీవనాన్ని నిర్మాణం చేయడంలో సహాయకారి. సంస్కారంలోని, అడ్డూ అదుపూలేని ప్రవృత్తిని సాధన ద్వారా, తపస్సు ద్వారా అత్యంత ప్రశాంతంగా, త్యాగమయంగా మలచవచ్చునన్నది ఒక నిత్యసత్యం. నాశనం చేయడానికి బదులు - ప్రవృత్తులను సరిఅయిన దారిలో ప్రవహింప జేయడం, స్వార్థంనుండి లాలసనుండి వెలికి తెచ్చి వానిని ప్రేమ, త్యాగముల మార్గంలో ప్రవహింప



జేయడం మరింత ప్రధానమైన అంశం అన్నది మన దృఢ విశ్వాసం.

## గురుదేవుల సంక్షిప్త పరిచయం

పరమ పూజ్య గురుదేవులు పండిత శ్రీరామ శర్మ ఆచార్య ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రా సమీపంలో గల ఆవల్‌ఖేడా గ్రామంలో ఆశ్వయుజ కృష్ణత్రయోదశీ శుభదినాన (క్రీ.శ.1911 సెప్టెంబరు 20) ఒక సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. దశ వర్ష ప్రాయంలో పండిత మదనమోహన మాలవ్యా గారి వద్ద గాయత్రీ మంత్ర దీక్షను స్వీకరించి యజ్ఞోపవీత ధారణ చేశారు. 15 సం॥ ప్రాయంలో హిమాలయ యోగి స్వామి సర్వేశ్వరానంద గురుదేవుల సాక్షాత్కారం పొందారు. వారి నిర్దేశము ననుసరించి అఖండ దీపాన్ని ప్రజ్వలింపజేసి



సంవత్సరానికి 24 మహా పురశ్చరణలు 24 సంవత్సరాలు చేశారు. కిశోరావస్థలోనే స్వాతంత్ర్య సంగ్రామ సేనానిగా పనిచేశారు. మూడుసార్లు జైలుశిక్ష ననుభవించారు. గాంధీజీని రాజకీయ గురువుగా ఎన్నుకున్నారు. మార్గదర్శనం పొందడానికి పలుమార్లు సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించారు. 1940వ సంవత్సరం వసంత పంచమి నుండి "అఖండజ్యోతి" మాసపత్రిక రచన, ప్రచురణ ప్రారంభించి మొదట ఫ్రీ గంజి, ఆగ్రా నుండి తరువాత "అఖండ జ్యోతి సంస్థాన్", మథుర నుండి ప్రచురణ కొనసాగించారు. తమ గురుదేవులు సర్వేశ్వరానందుల నిర్దేశాల ననుసరించి నాలుగు సార్లు హిమాలయ యాత్ర చేసి ఆరుమాసముల నుండి ఒక సంవత్సర కాలం అజ్ఞాత వాసంలో కఠోర తపో సాధన చేశారు. 24 మహా

పురశ్చరణలను పూర్తి చేసి 1953లో దూర్వాస మహర్షి తపోస్థలి వద్ద గాయత్రీ తపోభూమిని నిర్మించారు. అఖండాగ్నిని ప్రజ్వలింపజేశారు. 1957లో మథురలో 1008 కుండీల గాయత్రీ మహాయజ్ఞాన్ని నిర్వహించి, గాయత్రీ పరివార్‌ను సంఘటిత పరచి, గాయత్రీ మహావిజ్ఞాన గ్రంథాన్ని మూడు సంపుటాలుగా ప్రచురణ చేశారు. తమ మూడవ అజ్ఞాత వాసం నుండి తిరిగి వచ్చి 1960లో నాలుగు వేదములకు సరళ భాష్యము, 108 ఉపనిషత్తులకు భాష్యము, 20 స్మృతులకు హిందీ అనువాదము, 18 పురాణముల పునరుద్ధరణ, ప్రదర్శనా భాష్యము ప్రచురించారు. యుగ నిర్మాణ యోజన ప్రకటన, 1963లో శతసూత్రీ యోజన ప్రకటన, దేశవ్యాప్తంగా



సమాజనిర్మాణ కార్యక్రమం చేశారు. దేశవ్యాప్తంగా మంత్ర లేఖన సాధనా ప్రసారం, 2400 కోట్ల హస్త లిఖిత మంత్ర సంగ్రహం చేశారు. ధర్మ – ఆధ్యాత్మ, గాయత్రీ మహావిద్య, జీవన్ జీనేకీ కళా, సమగ్ర ఆరోగ్యం, వ్యక్తి–పరివార–సమాజ నిర్మాణం, వైజ్ఞానిక ఆధ్యాత్మ వాదనలపై 3200 కు మించి చిన్న పెద్ద పుస్తకాలను రచించి, ప్రచురించారు. షష్టి పూర్తి చేసుకున్న తరువాత 1971 జూన్ 20 నాడు మథురను వదలి ఒక సంవత్సరం పాటు ఉగ్రతపశ్చర్యకై హిమాలయాలకు ప్రస్థానం. ధర్మపత్ని వందనీయ మాతా భగవతీదేవి. హరిద్వార్‌లోని శాంతికుంజ్ ప్రారంభం. నూతన శక్తి కేంద్ర సంచాలనం. జాగృతాత్మల కొరకు ప్రాణ ప్రత్యావర్తన,



చాంద్రాయణ, కల్ప, సంజీవ సాధన, జీవన సాధన శిబిరాల నిర్వహణ. ఒక విశాల శాంతికుంజ పరివారంగా 240 మంది సంపూర్ణ సమయదానం చేసే కార్యకర్తల ఆగమనం. 5000 శక్తి పీఠాల స్థాపన. శిలాన్యాసం కొరకు, ప్రాణ ప్రతిష్ఠ కొరకు భారతదేశ మంతటా పర్యటన. విజ్ఞాన–అధ్యాత్మల సమన్వయం, గాయత్రీ మహాశక్తి – యజ్ఞ విద్యలపై అనుసంధానము కొరకు వైజ్ఞానికులకు స్వయంగా మార్గదర్శనం చేసి బ్రహ్మ వర్చస్ శోధ్ సంస్థాన్ నిర్మించారు. ఒక పరిపూర్ణ, ఆధునిక ప్రయోగ శాలను 1979లో నిర్మించారు. 1984లో సూక్ష్మీకరణ పంచకోశ సాధనను ప్రారంభించారు. వజ్రోత్సవాల సందర్భంగా 108 కుండముల గాయత్రీ మహాయజ్ఞాలు, జాతీయ ఐక్యతా



సమ్మేళనా పరంపరను దేశవ్యాప్తంగా నిర్వహించారు. విప్లవాత్మక దీప యజ్ఞ రూపకల్పన. విప్లవ సాహిత్య సృష్టి. 21వ శతాబ్ది ఉజ్వల భవిష్యత్తు ప్రకటన. 1990 వసంత పంచమి శుభదినాన మహాకాలుని సందేశం రూపంలో భవిష్య రీతి–నీతి ప్రకటన. తరువాత తమ మహా ప్రస్థానం గురించి సూచన. తమ కార్యభార్యాన్ని, శక్తిని వందనీయ మాతాజీకి సమర్పణ. తాము కోరిన విధంగా సమాధి స్థితిని పొంది 1990 జూన్ 2వ తేదీన, గాయత్రీ జయంతి శుభదినాన, గాయత్రీ మంత్రోచ్చారణతో మహా ప్రస్థానం.